This Question Paper contains 4 Printed Pages.

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

## Part-A

***Time : 2.15 Hours*** ***Marks : 30***

**సూచన :** మొదటి **15** ని॥లు ప్రశ్నపత్రం చదవండి. మిగతా **2** గం॥ల సమయంలో జవాబులు రాయండి.

**I. అవగాహన - ప్రతిస్పందన (చదువడం - అవగాహన చేసుకొని రాయడం)**

**(అ) కింది గద్యాన్ని చదువండి.** **5×1=5**

సుగ్రీవ హనుమదాదులు శ్రీరాముని దగ్గరకు వచ్చారు. హనుమంతుడు శ్రీరామునితో సుగ్రీవుని పట్టాభిషేక విషయం ప్రస్తావించాడు. దీనికోసం కిష్కింధకు రమ్మని ప్రార్థించాడు. తండ్రి ఆజ్ఞ మేరకు పద్నాలుగు సంవత్సరాల వరకు ఏ గ్రామంలో గాని, నగరంలో గాని, తాను అడుగుపెట్టనని చెప్పి పితృవాక్య పరిపాలనను మరోమారు చాటుకున్నాడు శ్రీరాముడు. సుగ్రీవునికి శుభం పలికాడు. తాను ప్రసవణగిరి మీదే ఉంటానన్నాడు. వర్షాకాలం పోయాక సీతాన్వేషణ ప్రయత్నం ప్రారంభించమని సుగ్రీవుణ్ణి ఆదేశించాడు. సరేనన్నాడు సుగ్రీవుడు. కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టాభిషిక్తులయ్యారు. కాలం గడుస్తూన్నది. శరత్కాలం వచ్చింది. సీతాన్వేషణ కార్యభారాన్ని సుగ్రీవుడికి గుర్తు చేశాడు హనుమంతుడు.

**కింది కీలక పదాల అర్థాలను ఒక్క వాక్యంలో వివరించండి.**

1. శుభం పలుకడం : ..................................................................

2. ప్రస్తావన : ..................................................................

**3.** పితృవాక్య పరిపాలన : ..........................................................................

**4.** అన్వేషణ : ..........................................................................

**5.** కార్యభారం : ..........................................................................

**(ఆ) కింది గద్యాన్ని చదివి ఖాళీలను పూరించండి. తరువాతి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

మాటలను ఉచ్చరించునపుడు కొన్నింటిని తేల్చి పలుకుటయు, కొన్నింటిని ఒత్తి పలుకుటయు, కొన్నింటిని మధ్యస్థముగా పలుకుటయు అనుభవసిద్ధమగు విషయమే. ఈ విధముగా ఆరోహణావరోహణాది క్రమములో పలుకుటను 'స్వరము' అని యందురు. ఉచ్చారణ సమయమున కంఠమునందలి నాదతంత్రులు ప్రకంపించునట్టి వేగమును బట్టి ఈ స్వరము కలుగును. ఉచ్చారణ సమయమున నాదతంత్రులు సాగిన దూరమును బట్టి ఊనిక కలుగును. ఏదేని మాటను ఒత్తి చెప్పవలసి వచ్చినప్పుడు గట్టిగా బలముగా చెప్పుట స్వాభావికం. ఊనిక, స్వరము ఈ రెండింటి కారణముగా ఉచ్చారణమున పెక్కు మార్పులు కలుగవచ్చును. అవి క్రమముగా భాషలో స్థిరపడవచ్చును.

**6.** స్వరమంటే ..........................................................................

**7.** ఉచ్చారణ సమయంలో ప్రకంపించేవి ..........................................................................

**8.** స్వరము కలగడానికి కారణం ..........................................................................

**9.** ఊనిక కలగడానికి కారణం ..........................................................................

**10.** ఉచ్చారణలో మార్పులు కలగడానికి కారణం ..........................................................................

02T(A)
**T**

www.sakshieducation.com

www.sakshieducation.com



**(ఇ) కింది పద్యాల్లో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** 1×5=5

11. శా. పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు, సం
విత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వా
యత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రో
చ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంకరామేశ్వరా!

లేదా

శా. ఆకంఠంబుగ నిప్డు మాధుకరభిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాఖాహారులు గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

**(ఈ) కింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5×1=5

కం. కాకేమి తన్ను తిట్టెనె
కోకిల తనకేమి ధనము కో కొమ్మనెనే,
లోకము పగయగు బరుసని
వాకున; జుట్టమగు మధురవాక్యమువలనన్

12. ఎట్లా మాట్లాడితే లోకము చుట్టము అవుతుంది?

13. ఎట్లా మాట్లాడితే లోకము శత్రువౌతుంది?

14. పై పద్యంలో పరుషంగా మాట్లాడేవారికి ఉదాహరణగా దేనిని చూపాడు?

15. పై పద్యంలో కోకిలను దేనికి ఉదాహరణగా చూపాడు?

16. పై పద్యానికి శీర్షికను పెట్టండి.

02T(A) P.T.O.

T

www.sakshieducation.com

www.sakshieducation.com



**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (సృజనాత్మకత)**

**(అ) కింది ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయండి.** **2×5=10**

17. 'కష్టపడితే విజయాన్ని సాధించవచ్చు' అనే నీతిని తెలియజెప్పే ఒక కథను రాయండి.

18. పల్లెటూళ్ళలో ఉండే ఆనందం, గొప్పదనం గురించి ఇద్దరు నగరవాసులు మాట్లాడుకుంటున్నట్టుగా సంభాషణ రాయండి.

19. 'విద్యావంతుడైన ఒక యువకుడు ఉద్యోగాల కోసం పాకులాడకుండా, స్వంతంగా వ్యవసాయం చేస్తూ, చక్కగా పంటలు పండిస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు. ప్రభుత్వంచే అవార్డులను కూడా పొందాడు.' అటువంటి యువకుణ్ణి పొగుడుతూ అభినందన వ్యాసం రాయండి.

---



www.sakshieducation.com